నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

నల్లకుంట, ఇతర చెరువులకు కాపాడుకుందాం

- ప్రజా సంఘాల ఐక్యవేదిక



నవతెలంగాణ- జడ్చర్ల

నల్లకుంట తో పాటు ఇతర చెరువులకు కాపాడుకుందాం ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. నల్లకుంట,పాటు ఇతర చెరువు కుంటలను వాగును కాపాడు కుందాం,ఒకవైపు ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల పేరుతో దృష్టిలో పెట్టుకొని హైడ్రా ను తీసుకువచ్చి ఎఫ్ టి ఎల్, సికం, బఫర్ జోన్ లోఉన్న ఇటువంటి అక్రమ కట్టడాలను కూల్చివేస్తుంటే, జడ్చర్ల చుట్టుపక్కల ప్రాంతాలలో సుప్రీంకోర్టు, హైకోర్టు కబ్జాలు పాల్పడవద్దని చెప్పిన కబ్జాదారుల తీరుమారడం లేదన్నారు. యదేచ్చగా అక్రమాలకు పాల్పడుతున్నారు. నల్లకుంటలో అక్రమంగా ప్రహరి గోడ మరియు 60, 70 సంవత్సరాల నాడు నిర్మించినటువంటి సమాధుల సైతం తొలగించినారు, జడ్చర్ల ఊరకుంటలో ఇండేన్ గ్యాస్ గోడౌన్, అనాథ శరణాలయం, బురెడ్డిపల్లి శివారులో మురగవానికుంట బొప్పాస్ కుంట గోధుమ కుంటలో కూడా అక్రమాలు జరుగుతున్నాయన్నారు. కావున ఈ విషయంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు,జిల్లా కలెక్టర్ గారిని కలసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లినాము, కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులకు సూచనలిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య, జాతీయ కార్మిక నాయకుడు ఎండి చాంద్ ఖాన్, రిటైర్డ్ ఉద్యోగస్తుల అధ్యక్షులు నయీముద్దీన్, ఇంజనీర్ నరసింహులు, ఉదయమిత్ర ఎస్ యాదగిరి, సామాజికవేత్త అనిల్ కుమార్, బాలు పాల్గొన్నారు,

పేద విద్యార్థిని చదువుకు చేయూత



నవ తెలంగాణ మహబూబ్ నగర్

స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో బీఎ తృతీయసంవత్సరం చదువుతున్న రూతమ్మ కు ప్రవేశ రుసుమును కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థినికి ఆర్థిక సహాయ నిధిని సోమవారం అందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి పి. సుధాకర్ రెడ్డి, పూర్ ఫండ్ కమిటీ కన్వీనర్ డాక్టర్. పి. విజయలక్ష్మి, బోధనేతర సిబ్బంది రాఘవేంద్ర పాల్గొన్నారు.

పూల అలీ మృతి బాధాకరం..



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పూల వ్యాపారం చేసే అలీ మృతి అత్యంత బాధాకరమని గ్రామ ప్రజలు అన్నారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అలీ... హైదరా బాదులోని ఓఆసుపత్రిలో ఆపరేషన్ విజయ వంతమైనా చివరికి మృత్యువు వెంటాడింది.. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జిహెచ్ఎం టి. సునీతను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట కొండ లో జి హెచ్ ఎం గా విధులు నిర్వహిస్తున్న టి.సునీత విద్యాభివృద్ధికి అందించిన సేవలకు గుర్తింపుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్ లోని రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఉన్నతాధికారుల చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను అందుకున్న టి.సునీతను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సన్నిధి ఆశ్రమం లో సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ కోశాధికారి సురభి జగపతి రావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి.రమణయ్య, యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు బాబుల్ రెడ్డి, అశ్విని చంద్రశేఖర్, బాల్ లింగయ్య, అశోక్ కుమార్, మేనేజర్ నరసింహా, సూపరింటెండెంట్ వెంకటేశ్వర మ్మ లు హాజరై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సునీతను శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు.

పల్లెర్ల హనుమంతరావు సేవలు మరువలేనివి

- తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మాజీ ఎంపీ. పల్లెర్ల హను మంత రావు 45వ వర్ధంతిని పురస్కరించుకుని పీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులు పల్లెర్ల గోపాల కృష్ణ, ప్రమోద్ కుమార్,గారు మరియు డా .వి.మురళీధర్ వి.మనోహర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పల్లెర్ల హనుమంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్, గౌడ్, సంజీవ్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి, సిజేబెనహార్,లింగంనాయక్,గంజిఆంజనేయులు, బాల స్వామి, రాములు యాదవ్,అనంతయ్య,తహేర్ , ఫహీం,ఖాదర్, సాదిక్, శంకర్, సంజీవ్,జాకీర్,తదితరులు పాల్గొన్నారు

దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రం విడుదల



నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రంను విడుదల చేశారు.దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగుజాన్ అధ్యక్షతన ఈ నెల 27 న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే సభకు హాజరు కావాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని ఆహ్వానించారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకూర్ డేవిడ్, జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షులు కడమంచి చెన్నయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలని రైతులు రాస్తారోకో



నవతెలంగాణ- మిడ్జిల్

గత రెండు నెలల నుండి పాల బిల్లులు రాక రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని మాజీ ఎంపీపీ సుదర్శన్, బీజేపీ మండల అధ్యక్షులు నరేందర్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. సోమ వారం మండల కేంద్రంలోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. పాడి రైతులకు మద్దతుగా ధర్నాలు పాల్గొని మాట్లాడారు, గేదెలకు ,ఆవులకు దాన ఖరీదు చేయడానికి కూడా డబ్బులు లేక రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటన స్థలానికి తహసీల్దార్ రాజు నాయక్ చేరుకొని జిల్లా అధికారుల దృష్టిక తీసుకెళ్లి పాడి రైతుల సమస్య లను పరిష్కరించే విధంగా గుర్తిస్తానే హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, పల్లె తిరుపతి, నారాయణరెడ్డి, జగన్ గౌడ్, భరత్, మోహన్,అంజి,నరేష్,జంగయ్య,సురేష్,హరిప్రసాద్ రెడ్డి, సంతోష్, పాల్గొన్నారు.

మందుబాబులకు గడ్డ రైతు వేదిక భవనం అడ్డా



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల 37 గ్రామపంచాయతీల గాను ఐదు రైతు వేదిక భవనాలను నిర్మించారు.పెద్ద రేవెల్లి,చిన్నరేవెల్లి,మోతీగనాపూర్, ఒడిత్యాల, కేలిరెడ్డిపల్లి గ్రామాలలో రైతు వేదిక భవనాలను నిర్మించారు. భద్రత లేని భవనాలలో కుర్చీలు ఫర్నిచర్ దోపిడీకి గురి అవుతున్నాయి అంతేకాకుండా మందుబాబులకు అడ్డాలుగా మారాయని గ్రామస్తులు తెలిపారు.

తెలంగాణ రచన చైతన్య దీపిక కాళోజి : కలెక్టర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని తీసుకురావడమే కాకుండా, స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని,సామాన్య ప్రజల కోసం పనిచేసిన మహా వ్యక్తి కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.కాలోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదా యంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవ కార్యక్రమంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు.కాలోజీ నారా యణరావు ఒక రచయితగానే కాకుండా, రాజకీయవేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా ,తెలంగాణ ఉద్యమకారుడుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డిఆర్ఓ రవికుమార్,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్,డిఆర్డిఓ నరసింహులు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే





- అరకొర వసతులతో దుర్భర పరిస్థితుల్లో ప్రభుత్వ బడులు
- కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న అనేక పాఠశాలలు
- ప్రహరీలు లేక అవస్థలు దుర్భర స్థితిలో ఏజెన్సీ ప్రభుత్వ పాఠశాలలు
- నిర్వాణ భారంతో తలలు పట్టుకుంటున్న ఉపాధ్యాయులు
- ప్రభుత్వ విద్యకు మంచి రోజులు రానున్నాయి : డిఇఓ



నవ తెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని పాలకులు అనేకసార్లు నమ్మబలికారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే 10 సంవత్సరాలపాటు విద్యారంగాన్ని మెరుగుపరుస్తామని గత పాలకులు చెప్పారు.అక్షరాస్యతలో అగ్ర భాగాన పాలమూర నిలబెడతామన్నారు.ప్రభుత్వ పాఠశాలల భవనాలను చూస్తే పాలకుల పనితీరుకు అద్దం పడుతుంది.ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ఎప్పుడు కూలిపోతుందో వార రోజులుగా జిల్లాలో కురిసిన వర్షానికి అధికారులు స్పందించి ఆ పాఠశాలల్లో బడులు నిర్వహించరాదని చెప్పారంటే భవనాల స్థితి ఎలా ఉందో మనకు అర్థం అవుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతంతో పాటు మైదాన ప్రాంతాలలో ప్రభుత్వ భవనాలను నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.



ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే పాఠశాలల భవనాలు పాలకుల వైఫల్యానికి నిదర్శనంగా నిలిచాయి.రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లగా ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు నిర్మించే ధ్యాసలో పాలకులు లేరు. ముఖ్యంగా దేశంలోనే అక్షరాస్యతలో వెనుక బడిన జిల్లా మహబూబ్ నగర్. అక్షరాస్యత పెంపొందింపడానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో అత్యంత వెనుక బడిన గట్టు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలో 679 పాఠశాలలు ఉండగా అందులో ప్రాథమిక పాఠశాలలు 195 ఉన్నత పాఠశాలలు 287 ఉన్నాయి.194 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 1,48,759 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఈ జిల్లాలో 200 పాఠశాలలకు పైగా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 638 పాఠశాలలు ఉన్నాయి.ప్రాథమిక పాఠశాలలో 219 ప్రాథమికోన్నత పాఠశాలలు 193 ఉన్నత పాఠశాలలు 236 ఉన్నాయి.1,78 72 మంది విద్యార్థులు చదువుతున్నారు. వనపర్తి జిల్లాలో మొత్తం 370 పాఠశాలలు ఉండగా ప్రాథమిక పాఠశాలలు 130 ఉన్నత పాఠశాలలు 192 ప్రాథమికోన్నత పాఠశాలలు 322 ఉన్నాయి. విద్యార్థులు 86706 మంది ఉన్నారు.గద్వాల జిల్లాలో మొత్తం 294 పాఠశాలలు కాగా 154 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.వీటిలో 100,956 మంది విద్యార్థులు చదువుతున్నారు. నారాయణపేట జిల్లాలో 359 పాఠశాలలో 152 ప్రాథమికోన్నత 139 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.వీటి పరిధిలో 91 325 మంది విద్యార్థులు చదువుతున్నారు.ప్రధానంగా నాగర్ కర్నూల్ లో కొల్లాపూర్ మండల పరిధిలోని నార్లాపూర్ బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం కొల్లాపూర్ మండల పరిధిలోని ముక్కుడిగుండం పాఠశాలల భవనాలు కూల డా నికి సిద్ధంగా ఉన్నాయి.జిల్లా కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వర్షం వస్తే చాలు జల్లెడలా కురుస్తుంది.ప్రభుత్వ దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లారు. వారం రోజులుగా కురుస్తున్న తుఫాను బీభత్సానికి వచ్చిన అధికారులు పాఠశాలను చూసి నివ్వెర పోయారు. పాఠశాలలో చదువు చెప్పరాదని సైతం అన్నారు. అయినా గత్యంతరం లేక ఉపాధ్యాయులు అక్కడే విధులు నిర్వహిస్తూ బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భవనాలను నిర్మించి పాఠశాలలను బలోపేతం చేయా లని ప్రజా సంఘా లు ఉపా ధ్యాయ సంఘాలు విద్యార్థి సంఘాలు కోరు తున్నాయి.

ప్రభుత్వ పాఠశాలకు మంచి రోజులు రానున్నాయి

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు పురాతన మైనవి ఉన్నాయి.వీటి స్థానంలో కొత్త వాటి కోసం ప్రతిపాదనలు పంపేమని.బడ్జెట్ రాగానే కొత్త భవనాల నిర్మాణం పై దృష్టి సాధిస్తున్నాం.ముఖ్యంగా ఇప్పటికే విద్యుత్ వాసిద్ధ కార్మికుల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మునుముందు కొత్త పాఠశాల నిర్మాణం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

గోవిందరాజులు డిఇఓ నాగర్ కర్నూల్ జిల్లా

వరద బాధితులకు విరాళాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

వరద బాధితులకు ఉదారంగా పలువురు దాతలు విరాళాలు ఇచ్చినట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. సోమవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల్లో ,వరదల్లో సర్వస్వం కోల్పో యిన బాధితులకు విరాళాలు సేకరించారు. దాతలు ఉదారంగా ముందుకు వచ్చి రూ"12,500 విరాళాలుగా అందజేశారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విరాళాలు అందజేశారు. దాతలకు సీఐటీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ అండ్ చైర్మన్ వెంకటరెడ్డి రెండు వేల రూపాయలు, మల్లికార్జున ఎంటర్ప్రైజెస్ చైర్మన్ మణిదీప్ 2000, శాన్వి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వాసు చైతన్య 2000, శ్రీకృష్ణ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఎండి మధుసూదన్



రెడ్డి 2000 విరాళాలు అందజేశారు. 10, 11 తేదీల్లో కూడా సీఐటీయూ కార్యకర్తలు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విరాళాలు సేకరించాలన్నారు. సేకరించిన విరాళాలను రాష్ట్ర కమిటీకి పంపిస్తున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.విరాళాల సేకరణలో చంద్ర కాంత్ ,రాజ్ కుమార్ ,వెంకటయ్య జహంగీర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

'ఫిర్యాదులను పరిష్కరించండి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారులతో కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం సుమారు (85)మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు, అధికారులకు సమర్పించారు. వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, రెవెన్యూ, భూముల సమస్యలు, పెన్షన్లు, ఇతర ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయి.ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కారం జాప్యం చేయవద్దని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా సాయితోపాటు, మండల, డివిజన్ లలో సైతం ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయ వద్దన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 5 సంవత్సరాల లోపు పిల్లలు పౌష్టికాహర లోపంతో బాధపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికార,మండల ప్రత్యేక అధికారులకు పలు సూచనలు చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు ,, డిఆర్డిఓ నరసింహులు, ఆర్డీఓ నవీన్, కలెక్టరేట్ ఏ ఓ శంకర్, జిల్లా అధికారులు ఉన్నారు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

16వ ఫైనాన్స్ సమావేశంలో పాల్గొన్న చైర్మన్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రధాన ఫైనాన్స్ సమావేశం హైదరాబాదులోని ప్రజా భవన్ లో సోమవారం జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. మహబూబ్ నగర్ పట్టణ నివాస జనాభా సామర్థ్యం పెరిగింది, కావున పట్టణ ప్రజలకు సరిపడా మౌలిక సదుపాయాలు అందించే విధంగా మా పట్టణానికి ప్రభుత్వం నుండి ఇచ్చే గ్రాంట్స్ సరిపోవడంలేదని సమావేశంలో అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టణానికి అదనంగా 2011లో 10గ్రామాలను పట్టణానికి అనుసంధానం చేశారని తెలిపారు. గ్రామాలుగా ఉన్న వాటిని పట్టణ వాతావరణం లోకి తేవాలంటే, అధికంగా మౌలిక సదు పాయాలకు ఖర్చు ఖర్చవుతుందన్నారు.మహబూబ్ నగర్ పట్టణం గత ఎన్నో ఏండ్లుగా అభివృద్ధి కోసం పూర్తి స్థాయి నిధులు ఇవ్వడం లేదని తెలిపారు. వెనకబడిన మరియు వలసల జిల్లాగా పేరుగాంచిన మా ప్రాంతాన్ని కనీస మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పరుచు కునేందుకు రాబోవు ఫైనాన్స్ లో మాపై చిన్న చూపు చూడక అదనపు గ్రాంట్స్ ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.తోటి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మెన్లు ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులు పాటిస్తేనే అధిక దిగుబడి



నవ తెలంగాణ - మిడ్జిల్

ఆధునిక పద్ధతులు పాటిస్తే పంటలు అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు సూచనలు రైతులందరూ పాటించాలని పాలెం వ్యవసాయ విశ్వ విద్యాలయం కళాశాల విద్యార్థులు సౌమ్య ప్రసన్న, వైష్ణవి ఉన్నారు. సోమవారం మండలంలోని కొత్తూరు గ్రామంలోని రైతు వేదికలో, మహబూబ్ నగర్ జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పంటలపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లా డారు. గ్రామీణ భాగస్వామ్య విశ్లేషాత్మక సదస్సు రైతులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అందులో భాగంగా గ్రామీణ మదింపు గురుంచి వివరించారు. రైతులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషించ దగ్గ విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల రైతులు కృష్ణారెడ్డి,రాజశేజర్‌రెడ్డి, ముసిలిరెడ్డి,అనిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు

సింహం తో నైనా పెట్టుకో అనిరుద్ రెడ్డితో పెట్టుకుంటే తట్టుకోలేవు

- లక్ష్మారెడ్డీ ఇవిగో నీ భూ అక్రమాలకు ఆధారాలు
- నేను చేసిన ఆరోపణలన్నింటికీ ఆధారాలు చూపించా
- అయినా నువ్వు కాంగ్రెస్ పార్టీలోకి రావొద్దు
- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల : జడ్చర్ల లోని సర్వే నెంబర్.149 లో ఉన్న భూములను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి బంధువులు, అనుచరుల పేరిట భూకబ్జాలకు పాల్పడ్డారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ సర్వే నెంబర్ లోని భూములతో పాటుగా అక్కడే ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు కు చెందిన 22 గుంటల భూమిని కూడా అక్రమంగా తమ పేరిట రిజిష్టర్ చేసుకున్నారని చెప్పారు. ఈ కబ్జాలకు సంబంధించిన అధికారిక ఆధారాలను ఆయన సోమవారం మీడియా ప్రతినిధులకు అందించారు. జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి నిర్మించిన సర్వే నెంబర్ 149 లో లక్ష్మారెడ్డి ఆయన అనుచరులు, బంధువులు కబ్జాలకు పాల్పడ్డారని గతంలో అనిరుధ్ రెడ్డి ఆరోపించగా, ఆయన చేసిన ఆరోపణలను నిరూపించాలని లక్ష్మారెడ్డి సవాల్ చేసారు. ఈ సవాల్ కు స్పందించిన అనిరుధ్ రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మారెడ్డి వర్గీయుల భూ ఆక్రమణలకు సంబంధించిన అధికారిక ఆధారపత్రాలను ప్రదర్శించారు. సర్వే నెంబర్ 149 లో 7.33 ఎకరాల భూమి ఉండగా అందులో 3 ఎకరాల భూమిని 1988 లో మత్స్యేంద్రనాథ్ అనే మాజీ మిలటరీ ఉద్యోగికి పట్టాగా ఇచ్చారని అనిరుధ్ చెప్పారు. ఈ 3 ఎకరాల్లో 22 గుంటల భూమి కల్వకుర్తి రోడ్డులో కలిసిందని తెలిపారు. ఈ 22 గుంటలు పోను మిగిలిన భూమిని మాత్రమే మత్స్యేంద్రనాథ్ నుంచి కొనుగోలు చేయాల్సి ఉండగా లక్ష్మారెడ్డి బంధువులు రోడ్డు కోసం ప్రభుత్వం తీసుకున్న 22 గుంటల భూమిని కూడా అక్రమంగా రిజిష్టర్ చేసుకున్నారని వివరించారు. సర్వే నెంబర్ 149 లో మిగిలిన భూమిలో ప్రభుత్వాసుపత్రి కోసం సరెండర్ చేసిన భూమిని కూడా ప్లాట్లుగా చేసి తమ వారి పేరిట రిజిష్టర్ చేసుకున్నారని చెప్పారు. వారి రిజిష్టర్ పత్రాల్లో ఆస్పత్రికి వెళ్లే 33 అడుగుల రోడ్డు ఒకవైపు ఉందని చూపిస్తూ, వాస్తవంలో మాత్రం ఎక్కడా రోడ్డును వదలకుండా మొత్తం భూమికి ప్రహరీ గోడలను నిర్మించుకున్నారని అనిరుధ్ విమర్శించారు. ఇదే సర్వే నెంబర్ లో దళితులకు కేటాయించిన భూములను కూడా ఎలాంటి పరిహారం ఇవ్వకుండా లక్ష్మారెడ్డి లాగేసుకున్నారని ఆరోపించారు. దీనికి సంబంధించిన బాధితురాలు మాట్లాడుతూ తమకు డబ్బు ఇవ్వకుండా బెదిరించి తమతో బల వంతంగా సంతకాలు చేయించారని రోదించారు. ఇదే సర్వే నెంబర్ లో 1.10 ఎకరాల భూమిని లక్ష్మారెడ్డి మేనల్లుడి ఇంట్లో పని చేసే శివయ్య అనే వ్యక్తి పేరిట రికార్డుల్లోకి ఎక్కించారని ఆరోపిస్తూ, దానికి సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు. తన బంధువులు, అనుచరుల భూములకు విలువ రావాలనే ఉద్దేశ్యంతోనే లక్ష్మారెడ్డి గట్టు మీద తన వారితో కబ్జా చేయించిన భూములను పెట్టుకొని ప్రభుత్వాసుపత్రిని మాత్రం వినాయకులను నిమజ్జనం చేసే లోతట్టు ప్రాంతంలో నిర్మించారని అనిరుధ్ దుయ్యబట్టారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదని వివరించారు. ఇరిగేషన్ శాఖ ఇఇ కృష్ణ మోహన్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పిన మాట వాస్తవమేనని ధృవీకరించారు. ప్రభుత్వం రోడ్డు కోసం తీసుకున్న 22 గుంటల భూమిని అక్రమంగా రిజిష్టర్ చేసుకున్న లక్ష్మారెడ్డి ఇప్పుడు తామేదో దాన కర్ణుడిలాగా ప్రభుత్వాసుపత్రి కోసం తమ సొంత భూమి ఇస్తామంటూ ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ భూ కబ్జాలను నిరూపిస్తే తాను ముక్కును నేలకు రాసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతానని లక్ష్మారెడ్డి సవాల్ చేసారని, ఆయన సవాల్ కు ప్రతి సవాల్ గానే తాను లక్ష్మారెడ్డి భూక్జాలకు చెందిన ఆధారాలను మీడియా ప్రతినిధుల ముందు పెడుతున్నానని చెప్పారు. అయితే తాను చేసిన ఆరోపణలను తాను నిరూపించినప్పటికీ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రాకూడదని అన్నారు. లక్ష్మారెడ్డి కూడా కాంగ్రెస్ లోకి వచ్చి తనతో పాటు పని చేస్తే తాను కూడా ఆయన లాగే భూ కబ్జాలు చేస్తానని ప్రజలు భావించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. కాగా తాను ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రి భూములకు చెందిన సర్వే నెంబర్ 149 గురించి మాత్రమే మాట్లాడానని, భవిష్యత్ లో లక్ష్మారెడ్డి ఆయన అనుచరులు చేసిన అన్ని అక్రమాలను బయటపెడతానని అనిరుధ్ రెడ్డి ప్రకటించారు.

ఊర చెరువు మరమ్మతులు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

భూత్పూర్ ఊర చెరువు స్లూయిస్ వద్ద దెబ్బ తిన్న చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె భూత్పూర్ ఊర చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవలి భారీ వర్షాల వల్ల భూత్పూర్ ఊర చెరువు స్లూయిస్ రంధ్రాల వద్ద కట్ట దెబ్బతిని నీరు వృధాగా వెళ్తుండగా ఇంజనీరింగ్ అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసు కురాగా, ఆమె తక్షణమే స్పందించి ఉర చెరువును సంద ర్శించారు. స్లూయిస్ వద్ద ఏర్పడిన రంధ్రా లకు వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, ఇందుకుగాను తక్షణమే అంచనాలు తయారు చేసి పంపించాలని ఇరిగేషన్ ఇంజనీర్లను ఆదేశించారు. తహసీల్దార్ రాజు, ఎంపీడీవో ప్రభాకర్ రావు, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ దయానంద్,డి ఈ అబూ సిద్ధికి, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ తదితరులు ఉన్నారు.

మృతురాలి డెడ్ బాడీ కోసం దుందుబి వాగులో ఎమ్మెల్యే గాలింపు చర్యలు



బాలానగర్ : రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన మాడమని చెన్నమ్మ (55). మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు గ్రామ శివారులోని దుందుబి నది (వాగు)లో పడింది. విషయం తెలుసుకున్న రెస్క్యూ ఆపరేషన్ టీమ్ వాళ్ల గత మూడు రోజుల నుంచి ఆమె డెడ్ బాడీ గురించి గాలిస్తున్నారు. సోమవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ వాళ్లతో కలిసి దుందుబి నది (వాగు)లో డెడ్ బాడీ కోసం గాలించారు. గత మూడు రోజుల శవం కోసం గాలిపు చర్యలు చేపడుతున్నప్పటికీ ఎలాంటి ఫలితం లభించకపోవడంతో జడ్చర్ల ఎమ్మెల్యే నేరుగా రంగంలోనికి దిగారు.

వినాయక పూజలో కటేమోని అనంత కిషన్

నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు కాలనీలోని ఎస్ ఆర్ నగర్ కాలనీవాసులు మూడవరోజు ఘనంగా వినాయక చవితి జరుపుకున్నారు.మూడో రోజు పూజ కార్యక్రమంలో కాటేమోని ఆనంద కిషన్ దంపతులు మరియు గిరిబాబు దంపతులు,ఆర్టీసీ వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.కాటేమోని అనంత కిషన్ మాట్లాడుతూ మూడవ వార్డుకు ఎవ్వరికి ఎలాంటి అవసరం ఉన్న కాలని సమస్యలు ఉన్న తాను ముందుండి ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆనందంగా ఉందని కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

ప్రజావాణి ద్వారా పోలీసు సేవలను వినియోగించుకోవాలి:ఎస్పీ



నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిశీలించి చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్సైలకు ఫోన్ ద్వారా సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజావాణి ద్వారా పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరి స్తున్నామన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 ఫిర్యాదులు అందాయని ఎస్పీ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

• సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి



నవతెలంగాణ- వీపనగండ్ల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సోమవారం రాముడు అధ్యక్షతన నిర్వహించిన భగత్‌సింగ్ శాఖ మహాసభలకు ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు, పోరాటాలు నిర్వ హించాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం భగత్ సింగ్ శాఖ కార్యదర్శిగా నాగరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణయ్య, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మండల కమిటీ సభ్యులు బాలగౌడ్, వి.కృష్ణయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి వారికి బాధ్యతలను అప్పగించారు. వినాయక చవితి నుంచి 5వ, 7వ, 9వ, 11వ రోజు వినాయకులను నిమజ్జనం చేస్తారన్నారు. కావున స్థానికంగా ఉన్న నల్లచెరువు, పెబ్బేరు మండలం రంగాపూర్ కృష్ణానది వద్ద నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, భారీ క్రేన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని, చెరువుల వద్ద గజ ఈతగాలను పెట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిమజ్జనం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభయ్యేవిధంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకొని నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేష్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేష్‌తో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారుడికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 71 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

అనుమతులు త్వరగా ఇవ్వాలి

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే వ్యాపారవేత్తలకు అవసరమైన అనుమతులను టీజీ ఐపాస్ ద్వారా త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ఇన్చార్జి మేనేజర్ రఘునాథ్ పరిశ్రమల ఏర్పాటు వచ్చిన దరఖాస్తుల గురించి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైన్స్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన అనుమతులు సకాలంలో ఇవ్వాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం స్వయం ఉపాధికోసం ఆయా సంక్షేమ శాఖల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 20 మంది లబ్ధిదారులకు టీ ప్రైడ్ ద్వారా సబ్సిడీ విడుదల చేస్తూ కమిటీ ఆమోదం తెలిపిం. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జిల్లా ఇండస్ట్రీస్ ఇన్చార్జి అధికారి రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మండల సమాఖ్యలో హైరింగ్ సెంటర్లు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలో ఇప్పటి వరకు 11 మండలాల్లోని మహిళా సమాఖ్యల్లో కస్టం హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం డీఆర్డీఓ, డీహెచ్ఎస్ఓ, ఏపీఎంలతో ఏర్పాటు చేసిన కన్వ ర్జెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరచింత, చిన్నంబావి రేవల్లి మండలాలలో కొత్తగా కస్టం హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డ్రోన్లు, గుంతలు తీసే యంత్రాలు, ఎలక్ట్రిక్ రంపపు యంత్రాలు, గడ్డి చుట్టలు చుట్టే యంత్రాలు, వాటర్ ట్యాంకర్లు, చెట్లు ఎక్కే నిచ్చెనలు లాంటి వ్యవసాయ పరికరాలకు ప్రస్తుతం గిరాకీ ఉన్నందున ఆ యంత్రాలను కొత్తగా ఏర్పాటు చేసే సెంటర్లలో కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వవచ్చునని సూచించారు.

రహదారి మరమ్మతులు చేపట్టండి

• సీపీఐ(ఎం)మండల కార్యదర్శి వెంకట్రాములు



రహదారిని పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

రామన్‌పాడ్ ప్రాజెక్టు వంతెన మీదుగా ఆత్మకూరు వెళ్లే రహదారి మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్రాములు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి గుంతలమయమైన రామన్‌పాడ్, ఆత్మకూర్ రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మదనపురం మండల కేంద్రం సమీపంలోని ఊకచెట్టు వాగుపై ఉన్న మినీ బ్రిడ్జి సరళాసాగర్, శంకర సముద్రం వరద నీటితో మునిగిపోవడంతో వనపర్తి జిల్లా కేంద్రం నుంచి ఆత్మకూరు, అమరచింత మండలాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయన్నారు. దీంతో వనపర్తి జిల్లా కేంద్రం నుంచి ఆత్మకూరు, అమరచింత మండ లాలకు వెళ్లే ప్రయాణికులు రామన్‌పాడ్ జలాశయం వంతెన మీదుగా ప్రైవేటు వాహనాల్లో గమ్యస్థానాలకు చేరుకుంటున్నారన్నారు. ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే గుంతలమయమైన రహదారి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చెన్నయ్య వెంకటేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

జీఎంఆర్‌కు సింగిల్ విండో చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ- పెబ్బేరు

దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డిని సోమవారం పెబ్బేరు సింగిల్ విండో అధ్యక్షుడు గౌని కోదండరామిరెడ్డి పరామర్శిచారు. ఇటీవల ఎమెల్యే తండ్రి జీ.కృష్ణారెడ్డి మృతి చెందగా సంతాపం తెలిపి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జీ.బుచ్చరెడ్డి, శేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి ముస్తాక్, శివ ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు అందజేత

నవతెలంగాణ-పెబ్బేర్

మండలంలోని సుగూరు గ్రామంలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నరసింహనాయుడు దంపతులు రూ.50వేల విరాళాలు అందజేసి గణనాథులకు పూజలు చేశారు. కార్యక్రమంలో మాల ఆంజనేయులు, అప్పరాల మన్యం, బోయ రాజు, గొల్ల రాఘవేంద్ర, గుణమోని స్వామి, బోయ శీను, కురుమూర్తి, చాకలి అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రొవిజినల్ లిస్టు సరిచూసుకోండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రొవిజినల్ లిస్టును సరిచూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్రమోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 10 నుంచి 13 వరకు అప్లికేషన్ తో పాటు సంబంధిత జిరాక్స్ సర్టిఫికెట్లను కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

స్ఫూర్తి ప్రదాత ప్రజాకవి కాళోజీ

• కలెక్టర్ ఆదర్శ్ సురభి
• ఘనంగా ప్రజాకవి జయంతి వేడుకలు



కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు, నాయకులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

స్ఫూర్తి ప్రదాత ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, కార్యాలయ సిబ్బంది కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. సమాజంలో అన్యాయాన్ని ఎదిరించడం, ప్రశ్నించడమే ఆయన నైజం అని నిజాం నవాబు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్య మానవునికి సైతం అర్థమయ్యే రీతిలో ఎన్నో కవితలు రాసి ప్రజల్లో



పెబ్బేరులో భాషాపండితులకు సన్మానం

చైతన్యం నింపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో...

పెబ్బేరు: మండలం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాహితీ కళావేదిక అధ్యక్షుడు, ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్‌గౌడ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, సామాన్యుల కష్టాలను, సమస్యలను, వాళ్ల గొడవను తన గొడవగా మార్చుకుని తన కలంతో పాలకులను కదిలించి, ప్రజల హృదయాలను గెలిచిన ప్రజా కవి, పద్మ భూషణ్ కాళోజీ నారా యణ రావుఅన్నారు. ఆయన జయంతిని తెలంగాణభాషా దినోత్సవంగా జరుపుకొంటున్నామన్నారు. తెలుగు చదువుదాం, తెలుగులో మాట్లాడుదాం, తెలుగులో రాద్దాం ఇదే కాళన్నకు నివాళి అన్నారు. అనంతరం తెలుగు భాషోపాధ్యాయులు ఇందిరమ్మ , శివనీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ శ్రీధర్, కవిత, శివాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం..

మదనాపురం: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అబ్రహాం లింకన్, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించిన వాడే ఆరాధ్యుడని సగర్వంగా ప్రకటించి , ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేదాజ్ఞాలను ఉల్లంఘించి పలు ఉత్సవాలను నిర్వహించాడన్నారు. అక్షర జ్యోతిని వ్యాపింప జేయాలనే తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్ స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకరని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ అమీర్, సిబ్బంది సుచరిత, శ్రీదేవి, నరసింహ, అనిత, సుమతి, సుజాత, శ్రీనివాసులు, శ్రీదర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్

ప్రజా సమస్యలపై ఉద్యమించండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



తెలంగాణ విలీనం వాస్తవాలు, వక్రీకరణ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-పాన్‌గల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం రేమద్దుల గ్రామంలోని పార్టీ కార్యాలయంలో సుజిత్ భగత్‌సింగ్ వీరశాఖ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యాయన్నారు. రెండు ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికొదిలేశాయన్నారు. మతాలు, కులాలు పేరుతో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చుపెట్టి ప్రజల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం ప్రజలను చైతన్య పరుస్తూ పోరాటాలు కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.


తెలంగాణ విలీనం వాస్తవాలు, వక్రీకరణ పుస్తకావిష్కరణ

రేమద్దుల గ్రామంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సోమవారం 'తెలంగాణ విలీనం, వాస్తవాలు వక్రీకరణ' పుస్తకాన్ని సోమవారం ఎండీ. జబ్బార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటల వారోత్సవాలు సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ రాజకీయ లబ్ధికోసం తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తుందన్నారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం 1946 సెప్టెంబర్ 11 నుంచి 1951 అక్టోబర్ 21 వరకు వామపక్షాల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కొనసాగిందన్నారు. ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని ఎర్రజెండా నాయకత్వంలో భూస్వాములు, రజాకార్లు, దేశ్‌ముఖ్‌ల భూములను పేద ప్రజలకు పంచారన్నారు. పోరాటంలో 450 మంది బలైయ్యారని గుర్తు చేశారు. వారోత్స వాలను సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.బాల్య నాయక్, మండల నాయకులు ఎం.వెంకటయ్య, జి.వెంకటయ్య, ఆంజనేయులు, భగత్, ఖాజా, చంద్రశేఖర్, కోదండ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల ఇబ్బందులు తొలగించండి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు, రామన్‌పాడు రహదారి మరమ్మతు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు కార్యదర్శి ఎం.ఆంజనేయులు ఉపాధ్యక్షుడు అజయ్ దేవన్న డిమాండ్ చేశారు. సోమవారం వారు దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఆత్మకూరు మదనాపురం మండలాల మధ్య ఉన్న ఒక చెట్టు వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆత్మకూరు నుంచి కొత్తకోట వనపర్తి వెళ్లాల్సిన ప్రయాణికులు రామన్‌పాడ్ డ్యామ్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ దారి కూడా గుంతలుగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి రహదారిని మరమ్మతులు చేసి ప్రయాణికుల ఇబ్బదులు తొలగించాలని కోరారు.



రహదారిని పరిశీలిస్తున్న వ్యా.కా.స.నాయకులు

అవార్డు గ్రీహీతకు సన్మానం




నవతెలంగాణ- పెబ్బేరు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రీహీత పలుస శంకర్ గౌడ్‌ను సోమవారం జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రంగస్థల కళాకారుల సంఘం నాయకులు ఉమామహేశ్, సర్వారెడ్డి, పెద్దికోట్ల వెంకటేశ్వర్లు, విజయ్, ఈశ్వర్‌రెడ్డి, విష్ణు, శివరాం, వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్ బైరోజు చంద్రశేఖర్, కళాకారులు పాల్గొన్నారు.

డీజేలు ఏర్పాటు చేస్తే కేసు నమోదు

వీపనగండ్ల :వినాయక విగ్రహాల వద్ద డీజేలు ఏర్పాటు చేస్తే యజమానులపై బైండ్ వర్ కేసు నమోదు చేస్తామని ఎస్సై నందికర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

న్యాయవాదులతో ఎమ్మెల్యే సమావేశం



గణనాథుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో సోమవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి న్యాయవాదులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులతో పలు అంశాల పై చర్చించారు అనంతరం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన గణపతికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఊకచెట్టు వాగు వంతెన పరిశీలన

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం నుండి ఆత్మకూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఊకచెట్టు వాగు వంతెనను సోమవారం తహసీల్దార్ అబ్రహాం లింకన్ పరిశీలించారు. ఇటీవల భాకీ వర్షాల వల్ల నీటి ఉధృతితో రోడ్డు ధ్వంసం కాగా ప్రజా రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్అండ్‌బీ శాఖద్వారా మరమ్మతు చేయించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ అధ్వర్యంలో నాయకులు ధ్వసమైన రహదారిని పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, డైరెక్టర్ తూము విజయ్, నాయకులు రామకృష్ణ, మహదేవన్ గౌడ్, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం ఎన్నిక

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సంఘం ఎన్నికలు సోమవారం వనపర్తి డిఐఓ కార్యాలయంలో అంజయ్య ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా వనపర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, సెక్రటరీగా కొత్తకోట ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్, ఉపాధ్యక్షులుగా పెబ్బేర్ ప్రిన్సిపల్ భద్రసేన్, జాయింట్ సెక్రటరీగా ఘనపూర్ ప్రిన్సిపల్ రాజశేఖర్, ట్రెజరర్ గా వనపర్తి ఉర్దూ మీడియం కళాశాల ప్రిన్సిపల్ హైమావతి ,సెక్రటరీగా వనపర్తి బాలికల కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య ఈసీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం వీరంతా సంఘ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ కొరకు పాటు పడతామని ప్రమాణస్వీకారం చేశారు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

• డాక్టర్ హేమవర్ధన్




రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ హేమవర్ధన్

నవతెలంగాణ- వీపనగండ్ల

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ హేమవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ హేమవర్ధన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిలువ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. తాగునీటిని వేడి చేసి తాగాలని ఎవరైనా జ్వరాల బారిన పడితే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, ఏఎన్ఎంలు గీత, మహేశ్వరి, ఆశా కార్యకర్త మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణనాథులకు ప్రత్యేక పూజలు



గణనాథుడికి పూజలు చేస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంతోపాటు ఆయా ఆయా గ్రామాల్లో నెలకొల్పిన గణనాథులకు సోమవారం గ్రామ యువకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట నెలకొల్పిన గణనాథుడికి డాక్టర్ ప్రియాంక ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, సూపర్‌వైజర్ డీఈవో రాఘవేందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, లోకేష్, దయాకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి:సీపీఐ

నవతెలంగాణ-వీపనగండ్ల

భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని సీపీఐ కొల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఫయాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని బొల్లారం చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 33 శాతం పంట నష్టం వాటిల్లితేనే నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం దారుణమన్నారు. నష్టపోయిన ప్రతి గుంట పొలానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వర్షాలకు తెగిన కాలువలు, రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, వంక గోపాల్, మండల కమిటీ సభ్యులు కురుమయ్య, గ్రామ కార్యదర్శి చల్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు సత్కారం



అధికారులను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ పద్మమ్మ అంజన్న

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని శంకరమ్మ పేట గ్రామంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు జలందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నారాయణను మాజీ సర్పంచ్ పద్మమ్మ అంజన్న, మాజీ ఉప సర్పంచ్ డబ్బు కృష్ణయ్య సోమవారం ఘనంగా సత్కరించారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం సెప్టెంబర్ 10, 2024 www.navatelangana.com

ప్రజావాణికి 194 ఫిర్యాదులు

• నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ- కందనూలు

ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరి ంచాలని కలెక్టర్ అధికా రులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమా వేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లతో జిల్లా కలెక్టర్ కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 194 ఫిర్యాదులు వచ్చాయన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటం పై నిర్లక్ష్యం వహించారాదన్నారు. ఎప్పటి కప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

11న ఉద్యోగ మేళా

నవతెలంగాణ నాగర్ కర్నూల్ రూరల్

జిల్లాలోని 10వ తరగతి, ఐటిఐ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులకు కల్వకుర్తి, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సెప్టెంబర్ 11న ఉద్యోగ మేళ నిర్వహిస్తారని జిల్లా ఉపాధి కల్పన అధికారి పత్రికా ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి పోతే, వరుణ్ మోటార్స్ హైదరాబాద్, శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు 18 నుండి 30 సంవత్సరాల వయసు గల 200 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించి, నెలకు 10 నుండి 15 వేల జీతం ఇస్తారని అన్నారు. పది, ఐటిఐ ఉత్తీర్ణత గల అభ్యర్థులకు హైదరాబాదులో శిక్షణ ఇప్పించి, మహబూబ్నగర్ లోని వివిధ ఫర్టిలైజర్స్ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పిస్తారన్నారు. ఉద్యోగ మేళ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తారని అన్నారు. సందేహాలకు 9701200819, 98854 62005 నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంపై నైపుణ్యత శిక్షణ

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పై నైపుణ్యత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ టీ ప్రభాకర్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులు,యాజమాన్యం గురించి వివరించారు. ప్రస్తుత వ్యవసాయం మోతాదుకు మించి రసాయన ఎరువులను వేయడం వలన నేల ఆరోగ్యం దెబ్బతిని పంట ఉత్పాదక శక్తి తగ్గిపోతుందన్నారు. ప్రతి రైతు కొంత విస్తీర్ణంలో రైతులకు అవసరమైన ఆహార కొరకై ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కీటక శాస్త్రవేత్త ప్రకృతి వ్యవసాయంలో చీడపీడల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు కే రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సూత్రాలు. కలిగే ఉపయోగాలను తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిశంకర్ డాక్టర్ బి రాజశేఖర్ ఈ జోత్స్న కెవికె శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయంపై రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు చర్చాగోష్టి లో 60 మంది రైతులు కేవీకే సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం

నవ తెలంగాణ కందనూలు



జిల్లా కేంద్రం లోని నెల్లికొండ వద్ద గల ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. తెలుగు ,జూవాలజీ ,కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో బోధించేందుకు ఆసక్తి కలిగిన అతిథి అధ్యాపకులు పీజీ లో 55% మార్కులతో ఉన్నవారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నెట్/ సెట్/పిఎచ్ డి అర్హత కల్గిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. 2024 సెప్టెంబర్ 11 (బుధవారం) వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో సర్టిఫికెట్ లతో నేరుగా డెమో ఇంటర్వ్యూ లకు హాజరుకావాలని తెలిపారు మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలి

ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

• మారేడు శివ శంకర్

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్

పట్టణంలోని ఆటో, క్యాబ్ డ్రైవరర్స్ యూనియన్ సమావేశం సిపిఐ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. ఈ సందర్భంగా, 1929లో ఆటో రిక్షా మోటర్ డ్రైవర్స్ అసోసియేషన్ ఏర్పాటై, హక్కుల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 22, 23వ తేదీల్లో కొత్తగూడెంలో రాష్ట్ర మూడో మహాసభలు జరుగుతాయని,ఈ సభకు కొత్తగూడెం సీపీఐ కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12000 జీవన భృతి కల్పించాలన్నారు. ఓలా ఉబర్ రాపిడో వాహనాల ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్ వెహికల్స్ నిషేధించాలని, మహాలక్ష్మి పథకం తో నష్ట పోయిన ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా ఆక్సిడెంట్ కింద పది లక్షలకు భీమ సౌకర్యం పెంచాలన్నారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు వృద్ధాప్య పించను వర్తింప జేయాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మెర ఆటో స్టాండ్ యూనియన్ నాయ కులు ఎండి రజాక్, రాజు, రవి, ఎండి కాజా, నాగేంద్రం, తుమ్మల శివుడు, జి పుల్లయ్య, శివుడు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకులానికి పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలి

• జిల్లా కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్

నవతెలంగాణ- తెలకపల్లి



ప్రవేట్ భవనంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల కళాశాలకు పర్మినెంట్ ప్రభుత్వ బిల్డింగును ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు సోమవారం పాఠశాలను స్వేరోస్ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి ఇప్పటివరకు సొంత భవనం లేక మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు తినడానికి డైనింగ్ హాల్స్ సరిగ్గా లేక,చదువుకోవడానికి తరగతి గదులు సరిగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతు న్నారన్నారు. వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల మహిళా కళాశాలకి సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా స్వేరోస్ జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్,కొమ్ము రాకేష్, తిల్లాపురం శ్రీకాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి పండుగకు అన్నదానం

• పెద్ద కార్పాములలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో బజరంగ్దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గణేశుని నిలబెట్టారు. అందులో భాగంగా గణేష్ దేవునికి పూజలు నిర్వహించారు. అనంతరం కావలి శ్రీశైలం,కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కావలి శ్రీశైలం, సుదర్శన్, రాముడు, కావలి వెంకటేశు, అరియాల మహేష్, అరగల వెంకటేష్, కావలి యాదగిరి, కోడేటి కృష్ణ, తదితరు లు పాల్గొనారు.

విష జ్వరాలతో అప్రమత్తం

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



విజృంభిస్తున్న విష జ్వరాలపై విద్యార్థులు ,ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ముఖ్యంగా డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని ఇంటపరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడంతో ,ఇంటి చుట్టు ప్రక్కల నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

కొల్లాపూర్ : విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండండి బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డికే మాదిగ అన్నారు. ఇంట్లో ఉన్న పరికరాలు శుభ్రంగా ఉంచుకొవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు మంచి నీటిని వేడి చేసుకుని గోరువెచ్చగా తాగాలని, మరి మరి విజ్ఞప్తి చేశారు.

స్తంభాలు.. ప్రాణ సంకటాలు

• వేలాడుతున్న విద్యుత్ స్తంభాలు వైర్లు
• భయాందోళనలో రైతులు
• పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయితే ఏకధాటి వర్షాలకు హైదరాబాద్- శ్రీశైలం హైవే రోడ్డు పక్కన పీరట్వానిపల్లి స్టేజ్ వద్ద, లత్తిపూర్ గ్రామ పరిధిలోని విద్యుత్ స్తంభం ఒకవైపు వంగిపోయి ప్రమాదకరంగా మారాయి. దీనికి తోడు పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు సరి చేయకపోవడంతో ప్రస్తుతం అవి ప్రాణాలకే ముప్పుల తయారయ్యాయి. ఈ వేలాడుతున్న తీగల గురించి స్థానిక ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న వీటిని విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే తప్పా.. పట్టించు కునేలా లేరని అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెల్టూరు సబ్ స్టేషన్ ముందు ఉన్న విద్యుత్ స్తంభం, అదే వరుసలో 500 మీటర్ల దూరంలో ఉన్న విద్యుత్ స్తంభం 11 కెవి తీగల పైకి ఆకులతో అల్లుకుపోయి ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలకు సపోర్టుగా ఉండవలసిన స్టే వైరు పూర్తిగా చెల్లచెదురుగా లేచి స్తంభానికి ఎలాంటి సపోర్టు లేకుండా ఉండడం ఇలా అయితే, వర్షానికి కుంటలో పడి 11 కె.వి విద్యుత్ స్తంభం నీటిలో దర్శనమిస్తుంది. స్థానికుల సూచన మేరకు విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు జంపర్లు తీసేసి ఆ ప్రాంతానికి విద్యుత్ సరఫరా పూర్తిగా



నిలిపివేశారు. పలు గ్రామాలలో ఈ వైర్లు వంగుతో ప్రమాదకరంగా మారుతున్నాయి. విద్యుత్ అధికారులు ఈ రోడ్డు పక్కన నుంచే రాకపోకలు సాగిస్తున్నా.. వారికి ఈ ప్రమాదం కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరుగుతే తప్ప పట్టించుకోరా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం పొంచి ఉన్న ఈ వైర్లు కింద పనిచేయలేమంటూ కూలీలు కూడా భయాందోళనకు గురై రావట్లేదని బాధిత రైతులు వాపో తున్నారు. సంబంధిత శాఖ విద్యుత్ అధికారులు పూర్తిగా పర్యవేక్షణ కొనసాగించి ప్రమాద భరితంగా ఉన్న స్తంభాలు, కరెంటు తీగలు గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. విద్యుత్ అధికారులకు కరెంటు బిల్లులపై ఉన్న ఆసక్తి సమస్యలను పరిష్కరించడంలో విద్యుత్ అధికారులకు లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వర్షానికి విద్యుత్ స్తంభం పూర్తిగా నేలకొరిగింది

భారీ వర్షానికి విద్యుత్ స్తంభం పూర్తిగా నేలకొరిగింది. పనులు చేస్తున్నాం కుంటలో ఎండాకాలం విద్యుత్ స్తంభం మొదట గోతులు తవ్వారు దాని కారణంగా భారీ వర్షానికి విద్యుత్ స్తంభం పూర్తిగా నేలకొరిగింది.

చింతల నాగరాజు
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి,

తెలంగాణ వైతాళికుడు కాళోజి



కొల్లాపూర్‌లో..

నవతెలంగాణ -తెలకపల్లి

తెలంగాణ ప్రజా కవి, నిజాం ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేసిన కాళోజి నారా యణ రావు జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో సిద్ధార్థ మోడల్ స్కూల్లో పాఠశాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు కాళోజి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం శివ ప్రసాద్, పాఠశాల డైరెక్టర్ ఏం సువర్ణలు మాట్లాడుతూ తెలంగాణకు, తెలంగాణ భాషకు, తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను కొని యాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో సోమవారం తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్,భాస్కర్,సుధీర్,అరుణ,చంద్రబాబు,ధర్మెంద ర్ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ :సమాజంలో సగటు మనిషి ఎదుర్కొనే కష్టాలు, బాధలు ,కన్నీళ్లు అన్యాయాలు అక్రమాల గురించి కవిత్వ రూపంలో రాసి,అటు ప్రజలను,ఇటు ప్రభుత్వాలను చైతన్యవంతం చేసిన ప్రజాకవి కాళోజీ అని వక్తలు పేర్కొన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ మోడల్ ఉన్నత పాఠశాలలో కాళోజీ నారాయ ణరావు గారి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ఘనంగా జరుపుకున్నారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, తెలుగు పండితులు వేదార్థం మధుసూదన శర్మ , ఉపాధ్యాయులు బి.రాంచందర్ రావు, ఎం.డి. మహమూద్,వెంకటరమణ,శ్రీనివాస శర్మ, అరుణ, శశికళ,చంద్రుడు,అక్రం పాల్గొన్నారు.

బిజినేపల్లి : తెలంగాణ వైతాళికుడు కాళోజి అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి కొనియాడారు .సోమవారం మండల పరిధిలోని ఖానాపూర్, గంగారం పాఠశాలలో ఘనంగా తెలం గాణ భాష దినోత్సవాన్ని కాళోజి నారాయణరావు 110 జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో కాలోజీ నారాయ ణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి,గంగారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్,ఉపాధ్యాయులు రత్న శేఖర్ ,రాజప్ప, అశోక్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి ,ఇందుమతి ,ఊర్మిళ, రఘువీర్, వెంకట నరసమ్మ సునీత శ్రీనివాసులు కిరణ్ మై అరుణకుమారి శాంతమ్మ స్నేహలత పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని ఆవంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయు రాలు పి అమృత ,ఉపాధ్యాయులు నరసింహ రెడ్డి,



పెద్దకొత్తపల్లిలో..

బి తిరుపతి రెడ్డి, ప్రేమ్ రాజు, రమాదేవి, యస్ చిరంజీవి, యస్ సువర్ణ, సరస్వతి, కవిత, యస్ ఆనంద్, జి తులసి, ప్రశాంత, అరుణ, శ్రీనివాస్, యం బాలయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : కాళోజి తన కవిత్వంతో స్వరాజ్య ఆకాంక్షను తన కవిత్వంతో ప్రజల్లోకి తీసుకువెళ్లిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణ రావు అని జిల్లా జానపద కళాకారుల సంఘం సంయుక్త కార్యదర్శి తుపాకుల వెంకటేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా మండల జానపద కళాకారులు చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జానపద కళాకారుల సంఘం సంయుక్త కార్యదర్శి తుపాకుల వెంకటేష్,జిల్లా.సహాయ కార్యదర్శి కాటేపాగ నరసింహ, జిల్లా సలహాదారులు తన్నీరుమల్లేష్, జిల్లా. ఉపాధ్యక్షురాలు. చీర్ల లక్ష్మి. సాంస్కృతిక సారధి కళాకారుని. బి రమాదేవి . జిల్లా.కార్యవర్గ సభ్యులు. జి యాదగిరి. పెద్దకొత్తపల్లి మండ లం.ప్రధాన కార్యదర్శి డి కేశవులు,మండలప్రచార కార్యదర్శి. పి పర్వతాలు,నక్కలపల్లి. ప్రచార కార్యద ర్శి. జూట, కైలాస కోట. చింతకుంట శంకర్, వెన్న చర్ల. అధ్యక్షులు. డబ్బా సలేశ్వరం, చిన్న కొత్తపల్లి. ప్రచార కార్యదర్శి. హెూసన్న గౌడ్. ముష్టిపెళ్లి నిరంజన్, గంట్రావుపల్లి గ్రామప్రచార కార్యదర్శి కాకం చెన్నమ్మ, కొండ్రావుపల్లి. గ్రామ కళాకారుని రత్నమ్మ, సీనియర్ కళాకారుడు చెన్నప్ప రావు పల్లి, వెంకట స్వామి, గడ్డం యాదగిరి పాల్గొన్నారు.



తెలకపల్లిలో..



వెల్దండలో..



బిజినేపల్లిలో..

నిజాయితీకి మారుపేరు నరేందర్

• ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవతెలంగాణ అచ్చంపేట

నిజాయితీకి మారుపేరు నరేందర్ అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.నరేందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మన్ననూరు నుంచి అమ్రాబాద్ వెళ్లే మెయిన్ రోడ్డు రోడ్డున నరేందర్ స్తూపాన్ని కుటుంబ సభ్యులు నిర్మాణం చేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాలు స్తూపాన్ని ఆవిష్కరించారు.సభ కార్యక్ర మానికి పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దేశనా యక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ... నిజాయితీకి మారుపేరు నరేందర్ అని నేను 2004లో ఎమ్మెల్యే గా ఉన్న ప్పుడు అనేకమంది కాంట్రాక్టర్లు ప్రాజెక్టు పనులలో నాణ్యమైన పనులు చేస్తేనే బిల్లులు చేసేవారని ధైర్యంగా సమాధానం చెప్పేవారని గుర్తు చేశారు. నరేందర్ ఎంతో సంపాదించుకోవడానికి అవకాశాలు ఉన్నప్పటికీ నిజాయితీగా విధులు నిర్వహించారని. ఇలాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటా రని అన్నారు. చిన్నతనంలో హైదరాబాదులో నేను డాక్టర్ చదువుతుండే వాడిని వారు ఇంజ నీరింగ్ చదువు తుండేవారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం చదువుకోటానికి వందల సార్లు వెళ్లి నిరంతరం చర్చ చేసేట టువంటి వాళ్ళు ఏది ఉన్నా ఏది ఆశించ కుండా నిస్వార్థంగా నీతి నిజాయితీగా నిరాడంబరంగా ఒక కమ్యూనిస్టు నాయకుడిగా చివరి వరకు నిలబడ్డ వ్యక్తి నరేందర్‌ని కొని యాడారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

అనంతరంసీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు ఉద్యమాల ఆకర్షితుడై ఈ ప్రాంతంలో సామాజికంగా రైతులు కార్మికులు, వ్యవసాయ కూలీల ,పక్షాన నిరంతరం ఆలోచన చేసే ధోరణి కలిగినటువంటి వ్యక్తిని కొనియాడారు.నరేందర్ ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూనే పేదల పక్షాన నికార్సుగా నిలబడి నిరంతరం ప్రశ్నించేవాడని గుర్తు చేశారు. స్టడీ సర్కిల్స్ రాజకీయ శిక్షణ తరగతులు అంతర్గతంగా బోధించే దాంట్లో కీలకంగా ఉండే వారిని తెలిపారు.ఉద్యోగరీత్యా అనేక అవకాశాలు వచ్చిన వాటన్నిటిని కూడా లెక్కచేయకుండా నిజాయితీగా నిలబడ్డ వ్యక్తి నరేందర్ అని కొని యాడారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి పర్వతాలు, ఆర్ శ్రీనివాసులు, బి ఆంజ నేయులు, ఆంజనేయులు ,జిల్లా నాయకులు శంకర్ నాయక్,మల్లేష్,ఈశ్వర్,నరసింహ, శ్రీనివాసులు , శివరాములు, బాలస్వామి, దశరథం , అశోక్ ,ఎండి సయ్యద్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, నాసరయ్య, నరేందర్ కుమారులు, సతీమణి బంధువులు తదితరులు ఉన్నారు.



ప్రత్యేక పాలనలో అస్తవ్యస్తం

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామీణ పాలన వ్యవస్థ అస్తవ్యస్తం. గత మూడు నెలలుగా మిషన్ భగీరథ మంచినీటి పైపు పగిలి ఆ మంచినీటి పైపులో మురుగునీరు కలు స్తున్నా పట్టించుకోని అధికారులు.ఆ కలుషిత నీరు తాగిన ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, నార్లా పూర్ గ్రామంలో గత మూడు నెలల క్రితం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచి టీ పైప్ లైన్ పగిలి ఆ పైపులో మురుగునీరు చేరుతుండడంతో ఆ నీరు కనిషితం అవుతుంది. ప్రజలు ఆ నీటిని తాగి రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక అధికారుల పాలనలో మేం ప్రతిరోజు విన్నవించుకున్న ఆ చేస్తాం చూస్తాం అన్న మాటే తప్ప ఇంతవరకు చేసింది లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కాబట్టి తక్షణమే ఆ పైపులైన్ మరమ్మత్తులు చేయించి సురక్షిత మంచి నీరు అందించాలని గ్రామ ప్రజానీకం కోరుతున్నారు.

గర్భిణులకు అవగాహన సదస్సు.

నవ తెలంగాణ- వంగూరు

వంగూరు మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మండలములోని గ్రామాల గర్భిణీ స్త్రీలకు వంగూరు నందు పరీక్షలు నిర్వహించామని డాక్టర్ శృతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్తహీనత రాకుండా తీసు కోవలసిన పౌష్టికాహారం మాత్రల గురించి అవగాహన కల్పించా మన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రోజమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

నవతెలంగాణ- పెంట్లవెల్లి



పెంట్లవెల్లి మండలంలోని సొసైటీలో 499 మంది రైతులకు మూడు కోట్ల 26 లక్షల రూపాయలు మాఫీ కాలేదని పిఏసీఎస్ అధ్యక్షులు విజయ రామారావు మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, మాజీ జెడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్ లు రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విజయ రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని చెప్పడం తప్ప చేసేదేమీ లేదని తూతూ మంత్రాన రుణమాఫీ చేపట్టి పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని తక్షణమే పెండింగ్లో ఉన్న రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని వారన్నారు.ఇప్పటివరకు రాష్ట్రంలో 470 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యమ పాశం గా మారిందని మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు సురేందర్ రెడ్డి అనే రైతు లేఖ రాసి ఆత్మహత్య చేసుకోవడమే దీనికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా తమ మొండి వైఖరి మానుకొని రైతులకు న్యాయం చేయాలని వారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేష్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల నిరసన

నవతెలంగాణ పెంట్లవెల్లి



తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు నిరసన చేశారు. అనంతరం అరైకి వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం ఇచ్చిన జీవో 81 85 వలన 55 నుండి 61 వయసు గల వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 2500 కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఒక్క నెల జీతం తీసుకోకుండానే ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పోయిందన్నారు.ప్రభుత్వం స్పందించి వీరిని ఆదుకోవాలన్నారు. జీవో 81 మీ సవరణ చేసి లేదా కొత్త జీవో ను తెచ్చి 60 సంవత్సరాల వయసు పైబడిన విఆర్ఏల వారసులకు అవకాశం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్ గౌడ్ నియామకం పట్ల నాయకుల హర్షం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నేరాలపల్లి మనోహర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం సామాజిక వర్గానికి గౌరవాన్నిచ్చే విధంగా ఉందని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వివాదరహిత నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు కృతజ్ఞతలు తెలిపారు.

వికలాంగులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ- పెద్ద కొత్తపల్లి

వికలాంగులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వికలాంగులను కించపరిస్తే చట్టరీత్యా నేరం. కొల్లాపూర్ సివిల్ జడ్జి ఆర్‌విఎస్ ఎస్ మీథిన్ తేజ. నవతెలంగాణ పెద్దకొత్తపల్లి. చేయూతనివ్వాలి కానీ కించపరచడం చట్టరీత్యా నేరమని సివిల్ జడ్జి ఆర్ వి ఎస్ ఎస్ మితిన్ అన్నారు.సోమవారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవనంలో వికలాంగులతో అవగాహన సదస్సు పి రామచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ సివిల్ జడ్జి ఆర్ విఎస్ఎస్ మితిన్హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు న్యాయ వాదులుమాట్లాడుతూ పలు సమస్యలపై సలహాలు సూచనలు ఇచ్చారు. అనం తరం సివిల్ జడ్జ్ నితిన్ మాట్లాడుతూ సకలాంగులతో, పాటు వికలాం గులకు సమాన హక్కులు చట్టాలు కలిగి ఉన్నాయని వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అదే విధంగా ఉపాధి హామీ పథకంలో సమాన పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. విద్య, వైద్య, ఉద్యోగ అన్ని రంగాలలోకూడా వికలాంగులు రాణిస్తున్నారని, వికలాంగుల చట్ట ప్రకారం కుంటి గుడ్డి పేర్లతో హేళన చేయడం పట్ల చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.సమావేశంలో న్యాయవాదులు పి రామచందర్. భాస్కర్ రెడ్డి, నిరంజన్, కుర్మయ్య, శివారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రామచందర్, పోలీస్ కానిస్టేబుల్ మల్లేష్ లోకాదాలత్ సిబ్బంది హరికృష్ణ, కోర్టు కానిస్టేబుల్ రాములు, వెలుగు సీసీ శరమంద,జిల్లా వికలాంగుల కన్వీనర్ ఆకారం నాగరాజు, ప్యారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్ యాదవ్, మండల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

అర్హులైన దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ హాల్లో సదరం క్యాంప్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 2128 దరఖాస్తులు రాగా వాటిలో లోకమోటార్ 1067 ఉన్నాయని డిఆర్డిఏ అధికారిని ప్రశ్నించారు. ఈ నెల10 నుంచి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ప్రతి బుధ, శుక్రవారాలలో తప్పని సరిగా సదరన్ క్యాంపులు నిర్వహించాలన్నారు. సదరం సర్టిఫికెట్లను మున్సిపల్ కమిషనర్లు అందజేయాలన్నారు. మెడికల్ కళాశాల చెందిన ఇద్దరు డాక్టర్లు సదరన్ సర్టిఫికెట్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్న కళాశాల ప్రిన్సిపాల్ రామ్ కిషన్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో సౌభాగ్య లక్ష్మి, డీ.ఆర్.డీ.ఏ. మొఘలప్ప, డాక్టర్ మల్లికార్జున, ఈ.డీ.ఎస్.సీ కార్పొరేషన్ ఖలీల్, కమిషనర్లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ



నవతెలంగాణ - నారాయణపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తెలంగాణ ,ఆంధ్ర రాష్ట్రాలలో అపారమైన ఆస్తి ,ప్రాణనష్టం జరిగిందని ఎంతోమంది నిరాశ్రయులయ్యారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ ఆవేదన వ్యక్తం చేశారు.నారా యణపేట జిల్లా కేంద్రంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. నష్టపోయిన వారికి మానవత్వంతో మన వంతు సహాయంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు చుక్క గోవిందు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి : ఏఐటీయూసీ

నవ తెలంగాణ - ఊట్కూర్



పెండింగ్ వెంటనే చెల్లించాలని, మధ్యాహ్నం భోజనం కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఊట్కూర్ మండల కేంద్రంలోని మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ తెలంగాణ మధ్యా హ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గత 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా పాఠ శాలలో 54,200 మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వెట్టిచాకిరి చేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు ఏఐటీ యూసీ ఆధ్వ ర్యంలో గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అనేక పోరా టాలు ఆందోళనలు చేసి రూ. 1000ల గౌర వ వేతనాన్ని రూ, 3 వేలకు పెంచుకున్నా నేటి ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా ఇంకా చెల్లిం చడం లేదని ఆరోపించారు. ఐదు నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ గ్రాటువిటీ ,పెన్షన్ తదితర వాటిని అమలు చేసి మధ్యాహ్న భోజన కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, సెంట్రలైజ్ కిచెన్ ఆలోచనని విరమించుకోవాలని న డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డును పూర్తి చేయాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి అప్పక్ పల్లి మీదుగా కోటకొండ, కోయిలకొండ వరకు రెండు వరుసల బీటీ రోడ్డును పూర్తి చేయాలనీ సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి అప్పక్ పల్లి మీదుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వెళ్లే కోయిల కొండ రెండు వరుసల బీటీ రోడ్డును గత ప్రభుత్వం మంజూరీ చేసిందని, టెండర్స్ పూర్తయ్యి రోడ్డు పనులు ప్రారంభించారు. దాదాపు 32 కిలోమీటర్స్ అసంపూర్తిగా వేశారని పేర్కొన్నారు. ఈ రోడ్డును కాంట్రాక్టర్ తన పనిలో భాగంగా పాత రోడ్డు ను ఏడాది క్రితం ధ్వంసం చేసి నేటికి రోడ్డు నిర్మాణం చేయలేదని, దీంతో రోడ్డు గుంతలమయం కావడంతో ఆర్టీసీ అధికారులు ఈ రూట్ లో వెళ్ళే బస్సులను రద్దుచేశారన్నారు. జిల్లా కేంద్రానికి ప్రతిరోజు చదువుకోడానికి వందల మంది విద్యార్థులు ఆ రూట్ లో ప్రయాణం చేస్తున్న పరిస్థితి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అధికారులు స్కూల్ బస్సులను కూడా నిలిపివేసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రయాణీకులు, విద్యార్థులు ఆటోలు, ద్విచక్ర ఇతర వాహనాలు ఆశ్రయించి ప్రయాణాలు కొనసాగిస్తుండగా ప్రయాణం చాలా నరకయాతంగా మారిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయమై అధికారులు, కాంట్రాక్టర్లు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు బీ.యాదగిరి, జీ.వెంకట్రాములు, ఎస్.సాయికుమార్, ఏ.నరసింహ, అంజి, గ్రామస్తులుప్రభాకర్, దస్తప్ప , శంకర్ నాయక్ , లస్మప్ప , దస్తప్ప పాల్గొన్నారు.

అనుమతి ఒక్కటే .. ట్రిప్పులు ఎన్నో..

వార్తకు స్పందన

నవతెలంగాణ - నారాయణపేట



నవతెలంగాణ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన అనుమతి ఒక్కటే ... ట్రిప్పులు ఎన్నో వార్తకు స్పందన లభించింది. నవతెలంగాణ దిన పత్రికల్లో వచ్చిన వార్తకు నారాయణ పేట తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ స్పందించి పట్టణ శివారులో గల కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర ఉన్న గుట్ట దగ్గర కు వెళ్లి అనుమతులు లేకుండా పట్టణ శివారులో గల కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర మూడు టిప్పర్లలో మొరం నింపుకొని ఉండగా తహసీల్దార్ వాటిని చూసి అనుమతులు ఉన్నాయని డ్రైవర్లతో ప్రశ్నించగా అనుమతులు లేవని తేలడంతో ఆ మూడు టిప్పర్లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టిప్పర్లు పోలీస్ స్టేషన్కు తరలించడంతో టిప్పర్ యజమానులు తహసీల్దార్ ను సంప్రదించారు. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి మళ్లీ ఇలాంటి పొరపాట్లు జరగవు అని తెలిపారు. తహసీల్దార్ జరిమానా చెల్లించి టిప్పర్లను తీసుకుని వెళ్లాలని సూచించడంతో టిప్పర్ జమానులు వెను తిరిగారు. ఇది గమనించిన పట్టణ ప్రజలు తహసీల్దార్‌ను అభినందించారు.

సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట



ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత నిస్తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి47 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ , ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీఓ మధుమోహన్‌లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

నిపుణులైన వైద్యులచే వైద్య పరీక్షలు

- ఎమ్మెల్యే శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవ తెలంగాణ - నర్వ

నిపుణులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిని బట్టి అవసరమైన వారికి ఉచిత పరికరాలను అందజేయడం జరుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ లు సూచించారు. సోమవారం నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అలింకో సహకారంతో మక్తల్ నియోజకవర్గంలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ఎంపిక శిబిరాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్‌లు ప్రారంభించారు. నారాయణపేట జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో రోజులపాటు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్,ఎమ్మెల్యే తెలిపారు. శిబిరానికి వచ్చిన దివ్యాంగుల వద్దకే నేరుగా వెళ్లి వారు ఎలాంటి వికల త్వంతో బాధపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. మొదటగా మక్తల్ నియోజకవర్గంలోని నర్వలో నిర్వహి ంచడం జరిగిందని,రెండవ శిబిరం కోస్గిలో, మూడవ శిబి రాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని దివ్యాం గులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉచితంగా పరికరాలను పొందాలని సూచించారు. ఆయా శిబిరాలలో నిపుణులైన వైద్యులు పరీక్షలు చేసి ఎవరెవరికి ఎలాంటి పరికరాలు అవసరమో నిర్ధారిస్తారని, నెల రోజులలోపు అలింకో సంస్థ కాన్పూర్ నుంచి పరికరాలు తెచ్చి పంపిణీ చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధితులందరిని ఆదుకునేందుకు అన్ని ప్రభుత్వ అనుబంధ శాఖల అధికారులు నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించి ఇచ్చారని, తాను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకు నేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారని, ఒకసారి క్రాస్ చెక్ చేసుకుని నివేదికను ప్రభు త్వానికి నివేదిస్తామని పేర్కొన్నారు. నర్వ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల నిర్మాణానికి గత కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐదెకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేశారని, గురుకుల, కస్తూర్బా పాఠశాలల నిర్మాణానికి అవస రమైన మరో 7 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు కలెక్టర్ చెప్పారని పేర్కొన్నారు. నీతి అయోగ్ లో నర్వ మండలం ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల సహకారంతో నర్వ మండల అభివృద్ధికి కృషి చేస్తా మన్నారు. కలెక్టర్ కు బిజీ షెడ్యూల్ ఉన్నా శిబిరానికి రావడం సంతోషం అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూని యర్ కళాశాల,క్రీడా మైదానం నిర్మించే ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలి ంచడం జరిగిందన్నారు. నర్వ మండలం చాలా వెనుకబడి ఉందని, వ్యవసాయ ఆధా రిత మండలమని, వర్షానికి నష్టపోయిన ప్రజలు, రైతుల ందరినీ ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. అధికా రులు సైతం నియోజకవర్గాన్ని వదిలి వెళ్ల రాదని స్వయంగా





ముఖ్యమంత్రి ఆదేశించారని, అధికారులు గ్రామాలలో వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలించి, వారికి అండగా నిల వాలని సూచించారు. కూలిన ఇండ్ల స్థానంలో బాధితు లందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చారు. మండలంలో వర్షానికి కూలిన ఇళ్ల జాబితా తయా రు చేసి తనకు ఇవ్వాలని తహసీల్దార్ మల్లారెడ్డి ని ఆదేశించారు. ప్రభుత్వపరంగా వారికి లబ్ది చేకూర్చడమే నాయకుల లక్ష్యమని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి 5 కోట్లు కేటాయించడం జరిగిం దన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నర్వ మండల కేంద్రం లోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను సిద్ధం చేసి, మండల కేంద్రంలోనే ఇంటర్ తరగతులను ప్రారంభించుకుందామని స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురుకుల,కస్తూర్బా పాఠశాలల నిర్మాణానికి 7 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు. వెనుకబడిన నర్వ మండ లంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వికలాం గుల రాజ్యాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో నకిలీ దివ్యాంగులు ఉన్నారని, సదరంలో కొందరు అనర్హులకు దివ్యాంగుల ధ్రువపత్రాలను జారీ చేస్తున్నారని కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేశారు. దీంతో అసలైన దివ్యాంగులకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.100 కోట్లు కేటాయించిందని, జిల్లాలోని దివ్యాంగులను ఆదుకునేందుకు వాటిలో కొన్ని నిధులు వచ్చేలా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జయ, పీఆర్‌ఈఈ, మండల ప్రత్యేక అధికారి హీర్యానాయక్, నర్వ తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండలనాయకులు, గ్రామాల ప్రజలు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

చక్రపాణిని అరెస్టు చేయాలి : కేఎన్‌పీఎస్

నవతెలంగాణ - మక్తల్



చక్రపాణిని అరెస్టు, సస్పెండ్ చేయాలని కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు డీ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గత నెల 18న ముడుమాల్ గ్రామ దేవాలయంలో దళితులను పెళ్లి చేసుకోకుండా గుడికి తలుపులు వేసి అంటరానితనాన్ని పాటించిన చక్రపాణి పై చర్యలు తీసుకోవాలని మూడుమాల్ దళిత న్యాయ పోరాట కమిటీ దాదాపు 20 రోజుల నుంచి అనేక ఆందోళనలను నిర్వహిస్తున్న ప్రభు త్వం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకో కపోవడంతో ఆందోళన కార్యక్ర మాలు కొనసా గుతూనే ఉన్నాయి. అందులో భాగంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి ఐదవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డీ చంద్రశేఖర్ మాట్లాడుతూ చక్రపా ణిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నదని ఆరోపి ంచారు. మరోవైపు చక్రపాణిని కాపాడడానికి హిందుత్వం పేరున పూజారి వర్గం చక్రపాణితో క్షమాపణ చెప్పించి వాట్సప్ లో పెట్టడాన్ని తీవ్రంగా ఖండి ంచారు. క్షమాపణ చెప్పించడంలో కూడా పూ జారి వర్గం హైటెక్ అంటరా నితనాన్ని పాటిస్తున్నదని ఆరోపించారు. చక్రపాణి పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ పేద బ్రాహ్మణులంతా పీడిత కులాల ప్రజ లతో కలిసి ఉద్యమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా చక్రపాణి అని అరెస్ట్ చేయాలని, సస్పెండ్ చేసి ఆయన నిర్వాకంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జీర్గల నాగేష్, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్, కేఎన్‌పీఎస్ కార్యవర్గ స భ్యులు మారెప్ప, ఉప్పర్ పల్లి అంబేద్కర్ సంగం అధ్య క్షులు బాలకిష్టయ్య, తల్వార్ నరేష్, బుడ్డప్ప, ఎం మహాదేవ్, పీ.మహాదేవ్,అంజి, నాగప్ప పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్
- ఎరువుల దుకాణాల తనిఖీ

నవతెలంగాణ - నర్వ



రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయిం చాలని, కల్తీ విత్తనాలను విక్రయించి మోసాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని నారా యణపేట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. సోమ వారం నారా యణపేట జిల్లా నర్వ మండలంలోని రాయికోడు గ్రామంలోని న్యూ నిఖిల్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకా ణాన్ని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ ఆకస్మికంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్తన స్టాక్ రిజిస్టర్లు, రసీదులు, ఇన్ వాయిస్ తదితర రికార్డులను పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రసీదులను తీసుకుని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచిం చారు. ఫర్టిలైజర్ డీలర్లు ఎరువుల విక్ర యాలను ఈ పాస్ విధానంతో మాత్రమే కొనసా గించాలని, ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని ,లేనిచో ఎరువుల దుకాణ యజమా నులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మండలంలో గత వారం రోజులుగా కురిసిన అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో నారాయణపేట మండల తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ , జిల్లా వ్యవసాయ అధికారి (ఏడీ) హైమావతి కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షులు జి.వెంకట్రా ములు మాట్లాడుతూ నారాయణపేట మండలంలో అధిక వర్షాలకు నష్టపోయిన వ్యవసాయ పొలాలను రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వరి పొలాలకు ఒక ఎకరానికి రూ.32 వేలు, పత్తి, జొన్న పంటలకు దాదాపు రూ.30 వేలు పెట్టుబడులు పెట్టడం జరిగిందన్నారు. ఈ మొత్తం కలిపి ఒక్కొక్క రైతు ఒక ఎకరాకు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయల దాకా నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఒక రైతు 33 శాతం నష్టపోతేనే నష్టపరిహారానికి అర్హుడని ఒక ఎకరాకు పదివేల రూ పాయలు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతపై ప్రభుత్వ అధినేతలకు ఉన్న ప్రేమ, చిత్తశుద్ధి ఎలాంటిదో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుందన్నారు. వరదల వల్ల రైతులు ఎంత నష్టపోతే ఆ విధమైన నష్టపరిహారం ప్రభుత్వం రైతులకు ఇచ్చి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్ష కార్యద ర్శులు బీ నారాయణ, ఏ బాలకృష్ణ, ఐ ఎఫ్ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నర్సింలు, వై. సాయిలు, రామాంజనేయులు, నర్సిరెడ్డి, లాలూ ప్రసాద్, శంకర్ నాయక్, దస్తప్ప, కిష్టప్ప రైతులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

భారీ వర్షాలు వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సలీం అన్నారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏ ఐ పీ కేఎస్) ఆధ్వర్యంలో రైతులు మండల కేంద్రమైన ఊట్కూర్ లోని తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ చింత.రవి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సలీం వెంకట్ రెడ్డి , చంద్రబాబు ఖీ బాబు అంజప్ప మాట్లాడుతూ మండలంలోని పెద్ద పోర్ల బిజ్వార్, కొత్తపల్లి పులిమామిడి, ఊట్కూర్ తదితర గ్రామాల్లో ఖరీఫ్ లో వేసిన పంటలన్నీ పత్తి వరి కంది కూరగాయలు పంటలు భారీ వర్షాల వరదల కారణంగా వరదలకు కుళ్లిపోయి ముంపు నకు ఇసుక మేటలు వల్ల దాదాపు 15 వందల ఎకరాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. అకాల వ ర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారంగా ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టప రిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మట్టి ఇల్లు వర్షాల కారణంగా పాక్షికంగా పూర్తిగ దెబ్బతిన్నాయని, ఇల్లు కూలిపోయిన వారికి నష్ట పరిహారం రూ.25 వేల చొప్పున అందించి ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అంటు వ్యాధులు మలేరియా టైఫా యిడ్ అలాంటి భయంకరమైన డెంగీ వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని, తక్షణమే వైద్య సే వలు అందించి నివారణ చర్యలు చేపట్టాలని డిమా ండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత ప్ర గతి శీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జీ. వెంకట్ రెడ్డి , మండల అధ్యక్షుడు బీ. చంద్రములు , ఉపా ధ్యక్షుడు, సాయి బోళ్ల బాబు ,కే లింగప్ప మం డల ప్రధాన కార్యదర్శి సీ. అంజప్ప, బీ నరసింహ , బాల కృష్ణ,తిప్పయ్య నరసింహులు, రైతులు పాల్గొన్నారు.





క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ - మక్తల్

నిజామాబాద్లో జరిగే సైక్లింగ్ పోటీలకు ఎంపికైన వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులను సోమవారం మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సన్మానించారు. పోటీలకు ఎంపిక య్యేలా తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించి అభినం దించారు. సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చూపి పథకాలు సాధించాలని జిల్లాకు మంచి పేరుతీసుకొని రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతికి పూజలు

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయక ప్రతిమకు సోమవారం జిల్లా పరిపాలనాధికారి సిక్తా పట్నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుడి మంత్రోచ్ఛరణలతో అర్చన చేయించి ఆశీర్వచనాలు అందుకున్నారు. మట్టి గణపతికి మహా మంగళహారతినిచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో పాటు ప్రజావాణికి వచ్చిన అర్జీదారులందరికీ కలెక్టర్ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, ఆర్డీఓ మధుమోహన్, కలెక్టరేట్ ఏవో జయసుధ, డీపీఓ కృష్ణ, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి, డీఎల్పీఓ సుధాకర్ రెడ్డి,పీఎస్ బాలరాజ్, ఏడీ సర్వే ల్యాండ్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన (బుధవారం) ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నారాయణ్ పేట పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్, నారాయణ పేట ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ముహమ్మద్ తఖీ చంద్ , మహమ్మద్ షాబుద్దీన్ చాంద్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ, అనుభవజ్ఞులైన వైద్యులు శివ నాగ సాయి దిలీప్ (ఎంబీబీఎస్, డీఎన్‌బీ, జనరల్ సర్జరీ), డా. డాక్టర్ సుమా చౌదరి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉచిత రోగ నిర్ధారణ, పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం ప్రజలు 9440654080 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

రూ. 25 వేల నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐఎంఎల్ మాస్‌లైన్ మండలకార్యదర్శి రామాంజనేయులు

నవ తెలంగాణ - ఊట్కూర్

వరదల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో వరదల్లో పాడైన పత్తి కంది వర్రీ పంటలను నాయకులు పరిశీలించారు. అనంతరం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కొత్తపల్లి గ్రామంలోని (వంకా యల కథలప్ప నాలుగ ఎకరాలు) తిరుమలేష్ ఆరు ఎకరాలు రెక్కల రాజు నాలు ఎక రాలు చాపల రాజు వర్రీ పత్తి కంది 10 ఎకరాలు కురువ రమేష్ ఆరు ఎకరాలు సంజమల్ల శీను నాలుగు ఎకరాలు చేపల నరసింహులు మూడెకరాలు చేపల రాజారాం నాలుగు ఎకరాలు రావిచెట్టు నరసింహులు పత్తి వర్రి 5 ఎక రాలు నక్కరాజు పత్తి కంది ఎనిమిది ఎకరాలు నక్క రామాం జనేయులు 5 ఎక రాలు వంకాయల నర్సింలు మూడు ఎకరాలు ఇలా చాల మంది రైతు పంటలు నష్టపోయారని పేర్కొన్నారు. కొత్తపల్లి గ్రామంలో దాదాపు 200 ఎకరాల వరకు నష్టపోయినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు తిరుమలేష్ , రైతు సంఘం నాయకులు చాపల రాజు, రైతులు గురువ రమేష్, చాపల నర్సింలు, రాజు ,శీను తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

ప్రజావాణి వాయిదా

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

హైదరాబాద్ మహాత్మాబాపు రావు పూలే ప్రజా భవన్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమం బుధవా రానికి వాయిదా వేసినట్లు కలెక్టర్ బీ. ఎం. సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మార్పును అనుసరించి అర్జీదారులు బుధవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా ప్రజలకు సూచించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- వైద్యాధికారిణి డా. ఏంజిల్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గర్భిణులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యాధికారిణి డా. ఏంజిల్ సూచించారు. సోమవారం జిల్లాలోని ఉప్పేర్, పరిధిలోని, అనంతపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పీహెచ్‌సీ వైద్యాధికారిణి గర్భిణులను పరీక్షించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య పరిస్థితులపై వివరించారు. అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీ కాన్పులను ప్రభుత్వ ఆసుపత్రి నందు చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించారు. మొదటిసారి గర్భం దాల్చిన వారు, ప్రత్యేకంగా తగినంత పౌష్టికాహారం, ఆరోగ్యంపై తప్పనిసరిగా శ్రద్ధ వహించి తగు సమయంలో పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పులు జరిగే విధంగా గర్భిణులకు ఆరోగ్యంపై , కాన్పు కాన్పు కుమార్తె కాన్పుకు కాన్పుకు మధ్య ఎడమ ఉండాలని, కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో వర్షాకాల పరిస్థితుల దృష్ట్యా గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేటట్లు చూడాలని అవగాహన కల్పించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీ, విజయభాస్కర్, ఏఎన్ఎం కవిత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు



నవతెలంగాణ - మల్దకల్

అయిజ నుంచి గద్వాలకి వెళ్లే ప్రధాన రహదారి గుంతలు మాయంగా మారింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. భారీ వర్షాల కారణంగా రోడ్లు చాలావరకు ధ్వంసమ య్యాయని స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్లు వేయించాలని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి ఎస్. రాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం బీఎస్పీ నాయకులు ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు రోడ్డుపై ప్రయాణం చేస్తున్నా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నా రన్నారు. ఈ రోడ్డు పనులు ప్రారంభించి త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లగా పాల కులు ఓట్లు వేయించుకుంటూ గెలుస్తూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాల కులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ రోడ్డుకు వెంటనే మరమ్మ తులు చేపట్టాలని, లేని పక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడ్తామని హెచ్చరించారు. పాలకులు దిగివచ్చి రోడ్లను పరిశీలించి ప్రజ లకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు.కార్యక్ర మంలో మల్దకల్ మండలం అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్, ప్రధాన కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడిని తీర్చాలి

- బీఆర్ఎస్‌బీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కస్తూర్బాగాంధీ విద్యాలయంలో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించాలని బీఆర్ఎస్‌బీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. సోమవారం కస్తూర్బాగాంధీ విద్యాలయంను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఐదు రోజుల నుంచి నీళ్ల లేక విద్యార్థులు బట్టలు ఉతుకోవడానికి కూడా తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నారన్నారు. అదేవిధంగా బాత్రూంలో ఉన్న ట్యాప్‌లలో నీళ్ల రావడం లేదని, బకెట్లలో నీళ్ల తీసుకొని పోవాల్సి వస్తుందని విద్యార్థులు పేర్కొంటు న్నాం న్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నెలకొన్న సమస్యలపై జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కలెక్టర్ స్పందించి విద్యార్థులకు నీటి వసతి కల్పించాలని,ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంపీహెచ్ డబ్ల్యూలో ఒక్క ఫ్యాకల్టీ ఉండడం వల్ల మిగతా సబ్జెక్టు లకు చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. అదేవిధంగా సీఈసీ గ్రూపులో కూడా ఇద్దరే ఫ్యాకల్టీ ఉన్నారన్నారు.తక్షణమే తాత్కాలిక ఫ్యాకల్టీ ని నియ మించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు రాజు, మత్తాలి తదితరులు ఉన్నారు.

అక్షరాస్యతపై అవగాహన



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని మల్లెందొడ్డి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో సోమవారం అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కలెక్టర్ బీఎం సంతోష్ ఆదేశాల మేరకు.. డీపీఆర్ఓ రఫీయోద్దీన్ ఆధ్వర్యంలో కళాకా రులు పర్యటించి ప్రజలకు అక్షరాస్యత, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, వెట్టి చాకిరి నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా మల్దకల్ మండలంలోని మల్లెం దొడ్డి గ్రామ పంచాయతీ ఆవరణలో అక్షరాస్యతపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కేశవులు, హజ్రత్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుడికి నివాళి

నవతెలంగాన - మల్దకల్

గత కొన్ని ఏళ్ల నుంచి చేనేత కార్మికుడిగా పని చేస్తూ మృతి చెందిన నర్సింహులుకు సోమవారం పటేల్ ప్రభాకర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, తిమ్మారెడ్డి , భాను ప్రకాష్ రెడ్డి, వీరేష్, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు, రామకృష్ణలు ఆయన పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే చేనేత కార్మిక సంఘం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు నరసింహులు (78) అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నరసింహులుకు భార్య, కూతురు, నలుగురు కుమారులు ఉన్నారు.



వెంటనే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు నర్సింగా రావు, శ్రీనివాస రావు (రెవెన్యూ) లతో కలిసి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు మొత్తం 50 దరఖాస్తులను స్వీకరించినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని, అర్జీదారులు కార్యాలయాలకు తరుచుగా రాకుండా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యాన్ని నింపిన.. ప్రజాకవి కాళోజీ

- కలెక్టర్ బీ ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కలాన్ని ఆయుధంగా మలచి తన రచనలతో ప్రజల్లో చైతన్యం నింపిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణరావు 110 వ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసిన గొప్ప వ్యక్తి కాళోజీ అని, కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు. కాళోజీ తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. కాళోజీ స్ఫూర్తి తెలంగాణ సాంస్కృతిక ఉద్యమానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవా దిశగా సాగిందని అన్నారు. కాళోజీని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగా రావు , ఇన్‌చార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో..



జోగులాంబ గద్వాలలో..

నవ తెలంగాణ - ఇటిక్యాల

మండల పరిధిలోని పదో పటాలయంలో ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతిని జరుపుకున్నారు. బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని కాలోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ కమాండెంట్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కవులలో కాళోజీ ప్రముఖులు అని, తన కవితలతో తెలంగాణ ప్రజలను ప్రభావితం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ప్రత్యక్షంగాను.. పరోక్షంగాను ఎంతో కృషి చేశారన్నారు. ఎలాంటి సందర్భంలోనూ ఏ పదవులకు , ఎలాంటి వ్యామోహాలకు లొంగని తత్వం కాళోజి సొంతం అన్నారు. ప్రజల గొడవను తన గొడవగా భావించి పోరాడిన మహాశాలి అని, అందుకనే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుని పుట్టిన రోజును తెలంగాణ రాష్ట్ర మాండలిక(భాష) దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్‌లు చౌహన్ , శ్రీనివాస రావు , ఆర్ఐ లు రాజారావు , గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నోనిపల్లికి కదిలిన అధికార యంత్రాంగం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి గ్రామం ముప్పు గ్రామానికి గురైన విషయం తెలిసిందే. గత పది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి చిన్నంపల్లి గ్రామం మొత్తం నీటి మునిగిపోయింది. దీంతో చిన్నన పల్లి గ్రామం మొత్తానికి గ్రామ విడిచి వెళ్లారు. గత రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిన్నోని పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి అనంతరం కలెక్టర్‌తో సమావేశమై విషయం తెలిసింది.. సోమవారం ఆర్డీవో రామ చంద్రనాయక్ ఆధ్వర్యంలో నలుగురు తహసీ ల్దారులు, నలుగురు ఆర్ ఐలు, నలుగురు పంచా యతీ కార్యదర్శులు , నలుగురు ఎస్‌ఐలతో శాంతి భద్రతలతో గ్రామా నికి చేరుకొని పరిశీలించారు . అనంతరం వారికి ఇచ్చిన ఆర్ ఆర్ సెంటర్లో తప్పులు ఉన్న సరిచేసి వారికి ఇచ్చిన ప్లాట్లను వారికి అప్పజెప్పారు. ఎలాంటి గొడవలు లేకుండా శాంతియుతంగా వారికి ప్లాట్లను అప్పజెప్పారు. చిన్నోనిపల్లి గ్రామాన్ని పూర్తిగా పరిశీలించి కలెక్టర్‌కు , తహసీల్దార్‌కు నివేదిక పంపిస్తామని ఆర్డీఓ తెలిపారు. దీంతోపాటు గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు కరెంటు కలెక్షన్ కూడా ఇస్తున్నారు. అంతేకాకుండా మిషన్ భగీరథ నీరందించేందుకు ఇంటింటికీ నల్లా కలెక్షన్ అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలోని తహసీల్దార్లు సరిత రాణి, వెంకట్రావు , జహీర్ అమాద్, రాధాకృష్ణ , ఇరిగేషన్ ఆఫీసర్లు ఉపేంద్ర , రాజేష్, సలీం , సుధాకర్ , ఆర్యు లు రాజు , తిరుమలేష్ , నాగిరెడ్డి , కృష్ణ , పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్ , మారెప్ప, ఆంజనేయులు, రవీందర్ గౌడ్ , ఎస్సైలు కేటీ మల్లేష్ , అబ్దుల్ సుఖం సురేష్ విజయభాస్కర్ , మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండలంలో కూలిన, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఆయా గ్రామాల్లోని ఇల్లు కూలిపోవడం కొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సర్వే చేయించి ఏఏ గ్రామాల్లో ఎన్ని ఇల్లు కూలిపోయాయి.. పాక్షికంగా ఎన్ని దెబ్బ తిన్నాయని ప్రతి గ్రామపంచాయతీ నుంచి పంచాయతీ కార్యదర్శుల రిపోర్టు ఈ విధంగా ఉంది. మద్దెల బండలో పూర్తిగా కూలిన ఇండ్లు మూడు, పాక్షికంగా దెబ్బతిన్నవి నాలుగు, బిజ్జారంలో ఒకటి పూర్తిగా కూలిపోయి పాక్షికంగా 5 దెబ్బతిన్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. మల్లెం దొడ్డి రెండు కూలిపోయి, ఒకటి పాక్షికంగా దెబ్బతిందని తెలిపారు. మేకల్ సోంపల్లి, నీల్ పల్లి లో ఒక్కో ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. తాటికుంటలో రెండు ఇల్లు పూర్తిగా కూలిపోయి, ఒకటి పాక్షికంగా దెబ్బతింది. ఉలిగేపల్లిలో ఒకటి పూర్తిగా కూలిపోయి.. నాలుగు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. విఠలాపురంలో మూడు ఇల్లు పూర్తిగా కూలిపోయి, నాలుగు పాక్షికంగా దెబ్బతిన్నాయని, ఎల్కూర్‌లో 16 పాక్షికంగా దెబ్బతిన్నాయని, పెద్ద పల్లిలో ఒకటి పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. అడవి రావాలి చెరువులో ఒకటి పాక్షికంగా కూలిందని, సద్దనోని పల్లిలో ఒకటి పూర్తిగా కూలిపోయి, ఒకటి పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. అమరవాయిలో రెండు పాక్షికంగా, చర్ల గార్లపాడు లో ఒకటి పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. పవనం పల్లిలో మూడు పాక్షికంగా దెబ్బతిన్నాయని, శేషం పల్లిలో రెండు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలో 12 ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో పాటు 47 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులతో విచారణ చేపట్టి తహసీల్దార్ ద్వారా కలెక్టర్‌కి నివేదించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.



గ్రామంలో నీటి ఎద్దడి..

- ఇబ్బందుల్లో కాలనీవాసులు

తెలంగాణ - మల్దకల్

ఎస్సీ కాలనీలోని 10వ వార్డ్‌లో సక్రమంగా నీటి సరఫరా కాకపోవడంతో నీటి ఎద్దడి నెలకొంటుందని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీ వాసులు పేర్కొంటున్నారు. వాటర్ మ్యాన్ గోవింద్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తూ, గ్రామంలో ఆయా వీధులలో నీటి సరఫరా చేయకున్న వస్తున్నట్లుగా తప్పుడు సమాచారమిచ్చి గ్రామ కార్యదర్శులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో 10 వ వార్డ్ కి సంబంధించి వీధిలైట్లు వేయాలని కాలనీ వాసులు గతంలో ఉండే పంచాయితీ కార్యదర్శికి మొర పెట్టుకుంటే వాటర్ మ్యాన్ గోవింద్, పంచాయితీ కార్యదర్శికి తప్పుడు సమాచారం ఇవ్వడంతో కొన్ని నెలలుగా కాలనీవాసులు చిమ్మ చీకటిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం వాటర్ సమస్యపట్ల ఈయనకు ఫోన్ చేసినా కానీ లిఫ్ట్ చేయకపోవడం, ఫోన్ లిఫ్ట్ చేసినా కానీ దురుసుగా సమాధానం ఇస్తున్నట్లు కాలనీ వాసుల పేర్కొంటున్నారు. ఒక్కమాటలో చెప్పా లంటే పంచాయితీ కార్యాలయానికి ఈయననే పెద్ద అన్నట్లుగా ప్రవర్తిస్తున్నట్లు గ్రామస్తులు అంటున్నారు. పైగా ఈయనకు గ్రామ నాయకుల రెకమెండ్, జిల్లా పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకుల మద్దతుతో మరింతగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా కలెక్టర్, డీపీఓ, మండల స్పెషల్ అధికారి, ఎంపీడీఓలు స్పందించి బిజ్వారం గ్రామ పంచాయితీ కార్యాలయ వాటర్ మ్యాన్ గోవింద్‌ను తొలగించి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతి



గట్టు : ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ బల్గేరా ఎస్సీ కాలనీ వాసులు సోమవారం ఎస్ఈకి వినతి పత్రం అందజేశారు. గట్టు మండలం బల్గేరా గ్రామం ఎస్సీ కాలనీలో ప్రతిరోజు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణం బలిగారా లైన్మెన్ రవి , గట్టు మండల ఏఈ చెన్నయ్య అని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలు నుంచి బల్గేరా ఎస్సీ కాలనీలో విద్యుత్ సరఫరా సరిగా ఉండడం లేదని, మాటి మాటికి పోవడం జరుగుతుండడంతో ఎస్సీకాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులకు గురవు తున్నట్లు పేర్కొన్నారు. రెండు సంవత్సరాలుగా బల్గేరా ఎస్సీ కాలనీని పట్టించు కోండగా నిర్లక్ష్యం వహిస్తున్న ఆ ఇద్దరు అధికారులపై తక్షణమే చర్యలు తీసు కొని కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ఈ లేకపోవడంతో డీఈ తిరు పతి రావుకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలోని బండారి సునంద , బుడకలప్రకాష్ , కొమ్ముల ప్రవీణ్ , మల్దకల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంపత్‌కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ - గట్టు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి తన బాధ్యతలను స్వీకరిస్తూ చత్తీస్గడ్ ఏఐసీసీ ఇన్చార్జిగా ఎన్నికైన సందర్భంగా అల్లంపూర్ మాజీ, ఎమ్మెల్యే మహారాష్ట్ర మాజీ ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్‌కుమార్‌ను సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ శీనులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతగానో కష్టపడిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీని వీడకుండా ఓటమి, గెలుపులను అంగీకరిస్తూ అలానే కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీపెద్దలు, కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ముచ్చోనిపల్లీ గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామాంజనేయులు టీచర్స్ డే రోజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న సందర్భంగా సోమవారం ముచ్చోనిపల్లీ పాఠశాలల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమని , ఇలాంటివి మరిన్ని అవార్డులు పొంది తమ పిల్లలకు మంచి చదువులు అందించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ గోవిందు , విశ్వనాథ్ , దేవేందర్ , సురేష్ , తిప్పన్న,అంగన్వాడీటీచర్ ఇందిర, పంచాయతీ సెక్రెటరీ మానస పాల్గొన్నారు.

పిల్లలను ప్రతిరోజు బడికి పంపించాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ ఎంబీ అక్బర్



నవతెలంగాణ - ధరూర్

పిల్లలను ప్రతిరోజు బడికి పంపించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎంబీ. అక్బర్, ఎం.ఈ.ఓ సురుష్ , ఎం.పీ.డీ.వో కృష్ణ మోహన్‌లు పేర్కొన్నారు. సోమవారం కేటీదొడ్డి మండలం లో సీ.ఆర్.పీ.ఎఫ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను రోజు బడికి పంపాలని, పత్తి చేళ్లలోకి పనికి పంపిస్తే క్లాస్‌లు మిస్ అవుతారని, తిరిగి సిలబస్ చెప్పలేరని అన్నారు. పిల్లలను బడికి పంపించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని అన్నారు. పిల్లలు రోజు బడికి రాకపోతే బోర్డు పరీక్షల్లో ఫలితాలు రావడం ఇబ్బంది అవుతుందన్నారు. ప్రభుత్వం పిల్లలకు ఉచితంగా బుక్స్ , స్కూల్ యూనిఫామ్ , మధ్యాహ్నం భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల లెవల్ సీ. ఆర్. పీ.ఎఫ్. సభ్యులు ఐదు రోజులు ఓ.ఎస్. సి. పిల్లలు హాజరు శాతం పెంచడానికి డోర్ టు డోర్ ల్యాండ్ టు ల్యాండ్ మోటివేషన్ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం 37 మంది పిల్లలను కలిసి11 మంది పిల్లలను బడికి తీసుకు వచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలోఅధికారులు,విద్యార్థినులు,గ్రామస్తులు పాల్గొన్నారు.